జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు


తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 165 మంగళవారం 11 నవంబర్– 2025 పేజీలు : 4 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

### ఢిల్లీలోని ఎర్రకోట వద్ద
## భారీ పేలుడు



**ఎర్రకోట మెట్రో రైలు స్టేషన్ సమీపంలో ఒక కారులో పేలుడు**
**పలు వాహనాలకు అంటుకున్న మంటలు**
**ఎనిమిది మంది మృతి, పలువురికి గాయాలు**
**ఎనిమిది కార్లు ధ్వంసం**


ఢిల్లీ,సందేశం టైమ్స్ : ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట దగ్గరలో పార్కింగ్ చేస్తున్న కారు భారీ పేలుడుకు గురైంది. ఈ పేలుడులో పది మంది మృతి చెందినట్లు సమాచారం. మరో 24మందికి గాయాలు కాగా, ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. పూర్తి

### ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ..
# పవన్ కల్యాణ్ పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు
## సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రివర్గ సమావేశం

**మామండూరు అటవీప్రాంతం, ఎర్రచందనం డిపో సందర్శన వివరాలు పంచుకున్న పవన్**
**పవన్ చొరవను ప్రత్యేకంగా ప్రస్తావించిన సీఎం చంద్రబాబు నేటి కేబినెట్ సమావేశంలో 70 అంశాలపై చర్చ పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం**



అమరావతి,సందేశం టైమ్స్ :ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు, సహచర మంత్రులు ప్రశంసలు కురిపించారు. పవన్ పనితీరు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని అభినందించారు. సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం డిపోను సందర్శించిన వివరాలను పవన్ కల్యాణ్ నేటి మంత్రివర్గ సమావేశంలో పంచుకున్నారు. వైసీపీ నేత పెద్దిరెడ్డి ఆక్రమణలపై ఆధారాలతో వీడియోలు తీయించానని తెలిపారు. సందర్భంగా ఆయన చొరవను, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న తీరును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగలతో ఏవైనా పరికరాలు చేద్దామని చంద్రబాబు ప్రతిపాదించారు.




### ఆ రాష్ట్రంలోని ప్రతి స్కూల్లో
## ఇకపై వందేమాతరం పాడాల్సిందే.!

ఇంటర్నెట్ డెస్క్: సందేశం టైమ్స్ : ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇకమీదట వందేమాతరం గేయాన్ని తప్పనిసరిగా ఆలపించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ సోమవారం తెలిపారు. ఈ మేరకు గోరఖ్‌పుర్‌లో 'ఏక్తా యాత్ర(' పేరిట నిర్వహించిన సామూహిక వందేమాతరం కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఇలా ప్రతీ పాఠశాలలో జాతీయ గేయాన్ని పాడటం ద్వారా.. పిల్లలకు చిన్ననాటి నుంచే దేశభక్తితో పాటు జాతీయ గేయంపై గౌరవభావం వంటివి అలవడతాయన్నారు.వందేమాతరంను వ్యతిరేకించే వారు దేశ ఐక్యత, సమగ్రతను అవమానించినట్టేనని ఈ సందర్భంగా యోగి అన్నారు. దేశంలో నివసించే ప్రతి పౌరుడూ విధేయతగా, ఐక్యత కోసం పనిచేయాలని కాంక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు.

### అందెశ్రీ మృతిపై
## చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ స్పందన



అమరావతి, సందేశం టైమ్స్ : ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలుగు సాహితీ లోకానికి అందెశ్రీ అందించిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు.

అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలి: సీఎం చంద్రబాబు

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని తెలిపారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటని చెప్పుకొచ్చారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఢిల్లీ సమీపంలో
## భారీగా ఆయుధాలు స్వాధీనం..



న్యూఢిల్లీ, సందేశం టైమ్స్ : దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరిదాబాద్ లో 350 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. వీటితో పాటు మూడు మ్యాగజైన్లు, పిస్టల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.

### పెట్టుబడులను అడ్డుకుంటే ఊరుకోం..
## వైసీపీకి ఎంపీ శ్రీభరత్ స్ట్రాంగ్ వార్నింగ్



విశాఖపట్నం, సందేశం టైమ్స్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , ఆయన అనుచరులకు నచ్చడం లేదని తెలుగుదేశం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ (ఆరోపణలు చేశారు. ఏపీ అభివృద్ధి చెందడం వైసీపీకి ఇష్టం లేదని ధ్వజమెత్తారు. పేదలను పూర్తి పేదరికంలోనే ఉంచాలనేది వైసీపీ సిద్ధాంతమని విమర్శించారు. జగన్ హయాంలో పేదలకు మేలు చేసే పథకాలు తీసేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన సంస్థలను తిరిగి పంపించేశారని ఆక్షేపించారు. వైసీపీ చేసే పనులకు, మాట్లాడే మాటలకు నిబద్ధత లేదని.. అది ప్రజలకు కూడా తెలుసునని చెప్పుకొచ్చారు ఎంపీ శ్రీభరత్.ఇవాళ(సోమవారం) విశాఖపట్నంలో ఎంపీ శ్రీభరత్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో యూనిటీ మార్చ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీన వైజాగ్ బీచ్‌రోడ్డులో, 17వ తేదీన గాజువాకలో యూనిటీ మార్చ్ జరుగుతోందని తెలిపారు. అందరినీ భాగస్వామ్యం చేసి పటేల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తామని చెప్పుకొచ్చారు.

### తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు అవగాహన అవసరం :
## మంత్రి లోకేష్



అమరావతి, సందేశం టైమ్స్ : తొలిసారి ఎన్నికల్లో గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలు తమ పాత్ర, బాధ్యతలను పూర్తిగా అర్థం చేసుకోలేదని, వారు ఇంకా రాజకీయ అనుభవం లేని వారనీ, సమన్వయ దృఢత్వం లేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ అన్నారు. అవగాహన లోపం కారణంగా, కొత్త ఎమ్మెల్యేలు తమ జాబితాలో ఉన్న సీనియర్ నేతల సహాయం తీసుకోవడం చాలా అవసరం అని సూచించారు. ఎమ్మెల్యేగానే గెలిచిన తర్వాత ఎదురైన సమస్యలను, ఆవశ్యకమైన మార్గాలను తెలుసుకునే ఆవశ్యకత ఉంది అని చెప్పారు. మంత్రి లోకేష్ సోమవారం ప్రభుత్వ కార్యాలయంలో సీనియర్ నేతలు, మంత్రులతో సమావేశమయ్యారు. వారితో మాట్లాడుతూ కొత్త ఎమ్మెల్యేలకు ఈ విషయాలపై అవగాహన కల్పించుకోవడం ముఖ్యమని సూచించారు. ఇక, ఈ నెల 14, 15 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించనున్న పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు అత్యంత విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థకు పుష్కలంగా పెట్టుబడులు తేవాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి దాదాపు రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు రావొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలీద్ జన్మదిన వేడుకలు.

## మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు.







సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 సంగారెడ్డి జిల్లా జోగిపేట లో ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్ జన్మదిన వేడుకను జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు కేక్ కట్ చేయించి ఖలేద్‌కు శాలువాతో మరియు పూలమాలలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డకూరి శంకర్, మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ ,ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, డాకూరి వెంకటేశం , అల్లే శ్రీకాంత్ , మార్క్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి , మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు ఖలేద్‌కు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మహిళల భద్రత “షీ” టీమ్ లక్ష్యం

## ఖేడ్ డివిజన్ షి టిం ఇంచార్జీ ఏఎస్ఐ తుసిరాం




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 10నవంబర్ సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని శెల్గిర గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో సోమవారం జిల్లా ఎస్పీ పంకజ్ పారితోష్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, ఇంచార్జీ ఎస్ఐ పూల బాయ్, ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి,సిఐ శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు నారాయణఖేడ్ డివిజన్ షి టిం ఇంచార్జీ ఏఎస్ఐ తుసిరాం,కానిస్టేబుల్ చాంగుబాయి ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రొగ్రాం నిర్వహించారు.డివిజన్ షి టిం ఇంచార్జీ ఏఎస్ఐ షి టీమ్స్ తెలంగాణ రాష్ట్రం లోని మహిళల రక్షణ, భద్ర కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని విద్యార్థులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకడలకు అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించడం ఈవ్ టీజర్ల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం మళ్లీ పట్టుబడితే నిర్భయ కేసును నమోదు చేస్తామని మరియు జిల్లా ఎస్పీ పంకజ్ పారితోష్ అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు ఇంచార్జీ ఎస్ఐ పూల బాయ్ షీ టీం పై ప్రత్యేకంగా నిఘా పెట్టడం జరిగింది. అపరిచితులు ఫోన్లు నుంచి వేధించిన వేధింపులకు గురిచేసిన హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని లేదా నారాయణఖేడ్ నియోజకవర్గ విద్యార్థులకు మహిళలకు అత్యవసరం ఉంటే ఖేడ్ డివిజన్ షి టీం ఇంచార్జీ ఏఎస్ఐ తుసిరాం పోన్ నెంబర్ 9492651635, హెడ్ కానిస్టేబుల్ చంగు బాయ్ 9121610750 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్వేర్ షాప్ ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 10: కౌడిపల్లి మండలం వెంకట్రావుపేటలో నూతనంగా ఫుట్వేర్ షాప్ ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ హాజరయ్యారు. ప్రొప్రైటర్ బాబర్ ఫుట్వేర్ షాప్ ను సోమవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యువత పట్టుదలతో ముందుకెళ్లి పని చేసినప్పుడే ప్రయోజకులవుతారని తెలిపారు. ఎవరికి నచ్చిన రంగంలో వారు ఎదగడంలో ఎంతో సంతోషం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికి ఒక్కో లక్ష్యం ఉంటుందని, ఎంచుకున్న లక్ష్యంలో ముందుకెళ్ళినప్పుడే అనుకున్నది దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దొంతుల దుర్గయ్య, దొంతుల రాజు, మన్నె సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాషా రామా గౌడ్, యాద గౌడ్, మైస గౌడ్, అమర్ సింగ్, సంతోష్ ఉన్నారు.

# ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ గారికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాళులు అర్పించారు.



సందేశం టైమ్స్: నారాయణాఖేడ్ ఇంచార్జి నవంబర్ 10: అందెశ్రీ భౌతికకాయం వద్ద పుష్పగుచ్చం ఉంచి మంత్రి శ్రద్ధాంజలి ఘటించారు.


ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు.అందెశ్రీ గారి మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు..తన మాట, పాటతో పేదల జీవితాలను కండ్లకు కట్టినట్టు చూపిన గొప్ప కవి అందెశ్రీ.బడుగుల జీవితాల మీద, మానవత్వం మీద... మాయమైపోతున్నాడమ్మ మనిషన్నవాడు వంటి అద్భుతమైన గీతాలు రాసిన గొప్ప మానవతావాది.తన కవితలతో,

ఉద్యమ పాటలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన విప్లవకారుడు.

స్వరాష్ట్ర సాధనలో ముక్కోటి గొంతులను ఒక్కటి చేసిన ఉద్యమ నేత.అలాంటి ఒక గొప్ప కవి, రచయిత, మానవతావాది ఈరోజు మన మధ్యలో లేకపోవడం తీవ్ర బాధాకరమైన విషయం.అందెశ్రీ గారు రాసిన జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించడం జరిగింది.

ఆయన భౌతికంగా ఈరోజు మన మధ్య లేనప్పటికీ, జయజయహే తెలంగాణ గీతం రూపంలో, అనేక పాటల రూపంలో చిరస్థాయిగా నిలిచి ఉంటారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థి%శీ%చారు.

# గ్రామీణ మహిళలకు మగ్గం వర్క్ ఉచిత శిక్షణ



సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో మహిళలకు నెలరోజుల పాటు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ కార్యక్రమం నేడు ప్రారంభమైంది. ఈ శిక్షణను స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ తెలిపారు.18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల గ్రామీణ మహిళలు ఈ శిక్షణకు అర్హులని, వారికి మధ్యాహ్న భోజన సౌకర్యం కూడా కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికేట్‌తో పాటు ఉచిత మగ్గం వర్క్ టూల్ కిట్ ఇవ్వబడనుంది.అభ్యర్థులు దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, 10వ తరగతి మెమో జిరాక్స్ ప్రతులు, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంక్ ఖాతా వివరాలు, కులం మరియు ఆదాయ ధ్రువపత్రాలను జతపరచాలని అధికారులు సూచించారు.అప్లికేషన్‌ల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 11, 2025గా నిర్ణయించారు. మరిన్ని వివరాల కోసం 79812 47710, 94901 03390 నంబర్లలో సంప్రదించవచ్చు.

# పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదకరం




**కోదాడ:** సందేశం టైమ్స్ :పిల్లలకు వాహనాలు ఇవ్వటం అత్యంత ప్రమాదకరమని కోదాడ సిఐ శివశంకర్ నాయక్ చర్చించారు శనివారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు పిల్లలు అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదానికి గురవుతున్నారని మరల వారు కోల్పోయిన జీవితం మళ్ళీ తిరిగి రాదని అందుకని ముందు జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ నాయక్ సూచించారు

# లారీ ఢీకొని తాపీ మేస్త్రీ మృతి

## కోదాడ ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణం

సందేశం టైమ్స్ : కోదాడ పట్టణ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక తాపీ మేస్త్రీ దుర్మరణం చెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, నవభారత్ గ్రామానికి చెందిన గండు శ్రీనివాసరావు (57) (తండ్రి: బూశయ్య) తన పని నిమిత్తం కోదాడ వచ్చి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

ప్రమాద వివరాలు:


తమ్మరబండపాలెం గ్రామ శివారులోని శ్రీ బాలాజీ ఫ్రీ కాస్ట్ వాలు వద్ద, పాత కోదాడ – ఖమ్మం హైవేపై, %ూరూ% 0549 నంబర్ గల లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రమాదానికి దారితీసింది. డ్రైవర్ తన లారీని ఎటువంటి సిగ్నల్స్ లేకుండా, అజాగ్రత్తగా ఒకేసారిగా ఎడమవైపున గల ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ వైపుకు తిప్పారు.దీంతో, లారీ వెనకాలే మోటార్ సైకిల్‌పై వస్తున్న శ్రీనివాసరావు తన వాహనంపై అదుపు కోల్పోయి, లారీ ముందు మరియు వెనుక టైరు మధ్యలో ఇరుక్కుపోయారు. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడి, రక్తస్రావంతో కొన ఊపిరితో ఉండగా, చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోపే మరణించినట్లు తెలిసింది.కేసు నమోదు:మృతుడి అల్లుడు అయిన దాసరి కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు, అనంతగిరి ఎస్సై ఎం. నవీన్ కుమార్ గారు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# ఈనెల 17న స్పెషల్ లోక్ అదలాత్



సందేశం టైమ్స్ : సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని ఈ నెల 17వ తేదీ శనివారం జరగనున్న స్పెషల్ లోక్ ఆధాలాత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రాజీ పడదగిన కేసులో గురు వర్గాల మధ్య అవగాహనతో పరిష్కారం కనుక్కోవడం వల్ల సమయం ధనం శ్రమ ఆదా అవుతాయని తెలిపారు ప్రత్యేక లోక్ అధలాతులో క్రిమినల్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ ఆస్తి తగాదాలు పంపండి డబ్బులు కేసులో సివిల్ తగాదాలు ఆర్చి తగాదాలు రాజీకి వస్తాయని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు

# ప్రైవేటుపరం కానున్న ”గడియారం ఆసుపత్రి ”



కర్నూలు కార్పొరేషన్ :నవంబరు10సందేశం టైమ్స్ : 1878 స్వాతంత్రం కన్నా ముందు బ్రిటిష్ కాలంలో నిర్మించిన గడియారం ఆసుపత్రిలో కర్నూలు నగరానికి పేరుగాంచిన ఆసుపత్రిగా ఉండేది. చాలామంది నగరంలోని ప్రజలు ఈ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి ఒకప్పుడు రోగులతో బిజీగా ఉండేది. నేడు పాలకుల, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల చికిత్స కోసం రోగులెవ్వరూ రాలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఆసుపత్రిలో అల్లోపతి, కుటుంబ నియంత్రణ, అర్బన్ హెల్త్ సెంటర్ లాంటివి ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఈ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది డిఎంహెచ్వో ఆధీనంలో ఉన్నవారు పని చేయాలి. ప్రభుత్వం ఈ ఆసుపత్రిలో వైద్యులను, నియమించకపోవడంతో, మందులను సరఫరా చేయకపోవడంతో రోగులకు సేవలు కరువై నిర్లక్ష్యానికి గురైంది. ప్రస్తుత ప్రభుత్వం పి పి పి భాగస్వామ్యంతో వైద్యశాలను ఆధునికరించే పనులు మొదలుపెట్టింది. ఆసుపత్రి నిర్వహణ అంత క్రడైవారు చూసేందుకు, వైద్య సేవలు కిమ్స్ వైద్యశాల వారు నిర్వహించే విధంగా ఒప్పందం కుదుర్చుకొని పనులు ప్రారంభించారు. పనులు పూర్తయి వైద్యులు వచ్చి ఇక్కడ వైద్య సేవలు అందిస్తే పేద ప్రజలకు వైద్యం అందకపోగా పేద ప్రజలందరినీ ప్రైవేటు వైద్యశాలకు పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

## అనువాదంతోపాటు అదనపు శ్రమా ఉంటుంది!

ముస్లిం బాల్య జీవిత అనుభవాలతో నెల్లూరు మాండలికంలో మహమ్మద్ ఖదీర్‌బాబు రాసిన పుస్తకాలు 'దర్గామిట్ట కతలు', 'పోలేరమ్మ బండ కతలు'ను అనువాదకురాలు డి.వి. శుభశ్రీ ఇంగ్లీష్ లోకి అనువదించారు. ఈ అనువాదాలను 'స్పీకింగ్ టైగర్' ప్రచురణ సంస్థ 'దట్స్ ఏ ఫైర్ ఆంట్ రైట్ దేర్' పేరుతో ఇటీవల విడుదల చేసింది. ఈ సందర్భంగా అనువాదకురాలితో 'వివిధ' సంభాషణ.

'దర్గామిట్ట కతలు', 'పోలేరమ్మ బండ కతలు' పుస్తకాలనే అనువాదానికి ఎందుకు ఎంచుకున్నారు?

నిజం చెప్పాలంటే పదేళ్ళ కిందట ఈ పుస్తకాలని చదివినప్పుడు అందరి లాగే ఇవి అనువాదానికి లొంగవని ఊరుకున్నాను. ఆపై ఖదీర్ బాబు గారు రాసినవే 'మెట్రో కథలు'లో కొన్నింటిని అనువదించాను. అయితే కాలక్రమేణా అనువాద ప్రక్రియపై నా అవగాహన పెరిగింది. అనేక భాషల అనువాదాలు చదవటంతోపాటు, ట్రాన్స్‌లేషన్‌లో పీజీ డిప్లొమా చేసాను. ఆ తర్వాత నాకు అనిపించింది ఏమిటంటే%-% అనువాదంలో భాషాపరంగానూ, ఇతరత్రానూ ఎన్నో అంశాలు కోల్పోయినప్పటికీ, ఒక పుస్తకం అనువాదం కావటం వల్ల ఎంతో మేలు కూడా జరుగుతుంది. ఇంగ్లిష్, రష్యన్, బెంగాలీ భాషల నుంచి తెలుగులోకి అనువదించడం కుదరని పని అనుకుని ఉంటే తెలుగువారు ఎంతో కోల్పోయేవారు. 'దర్గామిట్ట కతలు', 'పోలేరమ్మ బండ కతలు' వంటి పుస్తకాలు ఇంగ్లీష్‌లోకి వెళ్ళడం ద్వారా తెలుగేతరులకు మన సాహిత్యం, సంస్కృతి, భాష రుచి తెలిసే అవకాశం ఉంది. ఈ కథల్లో రచయిత మనల్ని నవ్విస్తూనే ప్రస్తావించిన అనేక విషయాలు సమాజాన్ని ఆలోచింపచేసే విధంగా ఉంటాయి.

బాల్య అనుభవాలతో ప్రాంతీయ మాండలికంలో రాసిన ఈ కథలను ఇంగ్లీష్‌లోకి అనువదించటం ఎలాంటి అనుభవం?

ఈ కథలు అనువదించడం సాహసమే. వీటిలో అనువాదానికి లొంగని మూడు అంశాలున్నాయి: నెల్లూరు మాండలికం, ముస్లిం తెలుగు సంస్కృతి కలగలిసి ఉండటం, అంతర్లీనంగా సాగే హాస్యం. ఈ మూడింటిని ఇంగ్లీష్ లోకి మార్చటం పెనుసవాలు. దీన్ని అధిగమించడానికి మూస పద్ధతిలో మాటకి మాట, పదానికి పదం అన్నట్టు కాకుండా, కొత్త ఆలోచనలు చేయాల్సి వచ్చింది. ముఖ్యంగా, ఇంగ్లీష్‌లో కూడా మన దేశీయ పరిమళం ఉట్టిపడే విధంగా అనువదించాలని నిర్ణయించుకున్నాను. వీలైనంతవరకు అవసరమైనచోట తెలుగు, ఉర్దూ పదాలను కొద్దిపాటి వివరణతో అలాగే ఉంచేసాను. లోకి తర్జుమా చేసాను.

మీ అనువాదంతో ప్రచురణ సంస్థలని ఎలా అప్రోచ్ అయ్యారు? ఈ క్రమంలో ఎదురైన అనుభవాలు ఏమిటి?

అనువాదాలకి గుర్తింపు, మార్కెట్ పెరుగుతున్నప్పటికీ, అనువాదాలను ప్రచురణ దాకా తీసుకు వెళ్ళటం ప్రయాసతో కూడుకున్న పనే. నేను ఐదారేళ్ళకు పైగా అనేక ప్రచురణ సంస్థల తలుపు తట్టాను కానీ పెద్దగా లాభం లేకపోయింది. అడపాదడపా ఆన్‌లైన్ మ్యాగజైన్లలో కథలు ప్రచురించాను. అనువాదకులు కేవలం అనువాదం మాత్రమే చేస్తారు అనేది అపోహ. ఒక పుస్తకం మరో భాషలో రావాలంటే అనువాదకులు చేపట్టే స్వచ్ఛంద అదనపు శ్రమ చాలా ఉంటుంది. కాపీరైట్ సంపాదించడం దగ్గర నుంచి, ప్రపోజల్ రాయటం, రీసెర్చ్ చేయటం, ప్రచురణకర్తని ఒప్పించటం వంటి పనులు లెక్క లోకి రావు. భారతదేశంలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ పనులన్నింటికీ నిర్దిష్టమైన సంస్థాగత ఆలంబన లేకపోవడం, అనువాద ప్రక్రియకి గానీ అనువాదకులకి గానీ ప్రోత్సాహం లేకపోవడం పెద్ద లోటు.

సంస్థాగతంగా ఏ ప్రోత్సాహం అవసరం?

కేంద్రీయ, రాష్ట్ర సాహిత్య అకాడెమీలు చాలా నాణ్యమైన పని చేస్తున్నాయి కానీ, మనకున్న భాషా సంపదకి అది సరిపోదు. దేశ భాషల్లోకైనా, విదేశీ భాషల్లోకైనా మన సాహిత్యం వెళ్ళాలీ అంటే ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, పౌరులు అందరూ పూనుకోవాలి. అనువాదకులను తయారు చేయడానికి కావలసిన శిక్షణ, అనువాదాన్ని వృత్తిగా చేపట్టడానికి అవసరమైన ఆర్థిక సాయం, ఫెలోషిప్స్, గ్రాంట్స్, రెసిడెన్సీస్ వంటివి కల్పించి, అనువాదాన్ని ప్రోత్సహించే ఎకోసిస్టమ్‌ను తయారుచేయడం అవసరం.

అనువాదాల్ని పెద్ద ప్రచురణ సంస్థల వద్దకు తీసుకువెళ్ళినప్పుడు కొత్త అనువాదకులు ఎలాంటి సవాళ్లకు సిద్ధం కావాలి?

అనువాదకులు తాము అనువాదానికి ఎంచుకున్న పద్ధతిని, తమ నిర్ణయాలని జస్టిఫై చేసుకోగలగాలి. మూల భాషనీ, వస్తువునీ రూపు మాపకుండా, అదే సమయంలో చేయకుండా చదువరులకు చేర్చడం ముఖ్యం.

## కార్తీక మాసం మూడో సోమవారం.. శివాలయాలకు పోటెత్తిన భక్తులు



అమరావతి, నవంబరు10 (సందేశం టైమ్స్) : భోళా శంకరుడుకి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం ఈ మాసంలో ఆ మహాదేవుడుని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది, విశిష్టమైనది అని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసంలో భక్తులు నదుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. అరటి డొప్పల్లో దీపాలు వెలిగించి నదుల్లో వదులుతుంటారు. శైవక్షేత్రాల్లో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తుంటారు. హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలు మార్మోగుతుంటాయి. ఇక కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా ఏపీలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పంచారామ క్షేత్రం, ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, పాదగయా క్షేత్రం, శ్రీశైలం ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి ఈశ్వరుడిని దర్శించుకుంటున్నారు.

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి వారి పంచారామ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. పవిత్ర కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా వేకువజాము నుంచి స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారు.

విశాఖపట్నంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు క్యూకట్టారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాలు మారు మ్రోగుతున్నాయి.

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

# కదిలొచ్చే.. వైద్య విద్యాలయం!



అమరావతి, నవంబరు10(సందేశం టైమ్స్) :వైద్య విధానంలో కీలకమైన ల్యాప్రోస్కోపిక్‌లో మరింత అధునాత శిక్షణను యువ వైద్యులు, వైద్య విద్యార్థులకు చేరువ చేయడమే లక్ష్యంగా 'కదిలొచ్చే వైద్య విద్యాలయం' సోమవారం నుంచి 32 రోజుల పాటు రాష్ట్రంలో అందుబాటులో ఉండనుంది. ఇప్పటికే ఎందరో వైద్యులకు శిక్షణ ఇచ్చిన ఈ వాహనాన్ని ప్రముఖ వ్యాపార సంస్థ 'జాన్సన్ అండ్ జాన్సన్' కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎసఆర్) కింద నిర్వహిస్తోంది. 'ఇన్‌స్టిట్యూట్ ఆన్ వీల్స్'గా పేర్కొనే ఈ వైద్య విద్యాలయం బస్సు.. గత ఆరేళ్లుగా కొన్ని వేల మంది వైద్యులకు, వైద్య విద్యార్థులకు శస్త్ర చికిత్సల్లో మెలకువలు నేర్పించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు చేరువైంది. వైద్యులు, వైద్య విద్యార్థులకు 'స్కిల్ ల్యాబ్' శిక్షణను ఉచితంగా అందిస్తుంది. సోమవారం నుంచి డిసెంబరు 11 వరకు ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్, పీజీ విద్యార్థులతో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు మొత్తంగా 1300 మందికి శిక్షణ ఇవ్వనుంది. ఎందరో ప్రముఖ వైద్యులు ఈ బస్సులో శిక్షణ పొందడం విశేషం. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కేవలం పాఠ్య, ప్రయోగ విజ్ఞానం అందుబాటులో ఉంది. అయితే, యువ వైద్యులు, విద్యార్థులు ఆశించిన స్థాయిలో అనుభవం గడించలేక పోతున్నారు. దీంతో వారు శస్త్ర చికిత్సల సమయంలో తడబడుతున్నారు. మరికొందరు సీనియర్ వైద్యుల పక్కన నిలబడి ఏళ్లతరబడి పరిశీలించాల్సి వస్తోంది. ఇలాంటి వారికి 'ఇన్‌స్టిట్యూట్ ఆన్ వీల్స్' ఎంతగానో ఉపయోగపడుతోంది. సోమవారం విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో తొలి రోజు శిక్షణ ప్రారంభం కానుంది. తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోకు ఈ వాహనం వెళ్లనుంది.

ల్యాప్రోస్కోప్ సర్జరీలపై శిక్షణ..

వాహనంలో ల్యాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స పద్ధతులు.. లైవ్ టిష్యూ (పిగ్ పేగులు), స్టిమ్యులేటర్స్(సర్జరీ లైవ్) వంటి పరికరాలను బస్సులో ఏర్పాటు చేశారు. వర్క్‌షాపలో ల్యాప్ పండోప్లికేషన్(కడుపులో నుంచి అన్నవాహికలోకి యాసిడ్ ప్రవేశించకుండా నిలువరించే చికిత్స), ల్యాప్ బౌల్ అనాస్టమోసిస(పేగు సర్జరీ), ల్యాప్ స్ప్లినెక్టమీ(ప్లీహం తొలగించడం), ల్యాప్ హిస్టరెక్టమీ(గర్భసంచీ తొలగించడం), ల్యాప్ కొలెక్టమీ(పెద్దపేగు తొలగింపు) లలో మరింత శిక్షణ ఇవ్వనున్నారు. యువ వైద్యులు, విద్యార్థులకు 'ఇన్‌స్టిట్యూట్ ఆన్ వీల్స్' అద్భుత అవకాశమని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రఘునందనరావు తెలిపారు.

# 227 మంది వైద్య నిపుణుల నియామకం




అమరావతి బ్యూరో నవంబరు10 (సందేశం టైమ్స్) : ప్రభుత్వ సెకండరీ ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీర్చేలా 227 మంది పిజి పూర్తి చేసిన వైద్యులు విధుల్లో చేరనున్నారని వైద్యారోగ్యశాఖ వెల్లడించింది. ఇన్ సర్వీస్ అభ్యర్థులుగా 12 సబ్జెక్టుల్లో పిజి పూర్తి చేసిన 227 మంది వైద్య నిపుణులను 142 సెకండరీ ఆస్పత్రులకు కేటాయించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. 100 పిహెచ్‌సిల్లో 155 మంది స్పెషలిస్ట్ వైద్యులు త్వరలో విధుల్లో చేరనున్నారని, 33 ఏరియా ఆస్పత్రుల్లో 60 మంది, 7 జిల్లా ఆస్పత్రుల్లో 10 మంది, 2 ఎంసిహెచ్ ఆస్పత్రుల్లో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులకు కౌన్సెలింగ్ విధానంలో పోస్టింగు ఇచ్చినట్లు తెలిపింది. మొత్తం 227 మందిలో 35 మంది గైనకాలజిస్టులు, జనరల్ మెడిసిన్ స్పెషలిస్టులు, 30 మంది జనరల్ సర్జరీ వైద్యులు, 26 మంది మత్తు (అనస్తీషియా) వైద్యులు, 25 మంది పిల్లల వైద్య నిపుణులు, 18 మంది ఎముకల వైద్యులు, 17 మంది రేడియాలజిస్టులు, 15 మంది కంటి వైద్య నిపుణులు, 9 మంది చెవి, ముక్కు, గొంతు (ఇఎన్‌టి) వైద్య నిపుణులు ఆయా ఆస్పత్రుల్లో సేవలు అందించనున్నారని వెల్లడించింది. అత్యధికంగా గూడూరు ఏరియా ఆస్పత్రికి నలుగురు స్పెషలిస్టుల్ని కేటాయించినట్లు తెలిపింది. వీరిలో పిల్లల వైద్యుడు రేరియాలజిస్ట్, చర్మవ్యాధి నిపుణుడు, పాథాలజిస్ట్ ఉన్నారని పేర్కొంది. 7 సిహెచ్‌సిలు, 6 ఏరియా ఆస్పత్రుల్లో ముగ్గురు చొప్పున స్పెషలిస్టుల్ని నియమించారని వెల్లడించింది. 31 సిహెచ్‌సిల్లో ఇద్దరు చొప్పున, 13 ఏరియా ఆస్పత్రుల్లో ఇద్దరేసి, 3 జిల్లా ఆస్పత్రులకు ఇద్దరు చొప్పున వైద్య నిపుణులను నియమించినట్లు పేర్కొంది. మరో 97 ఆస్పత్రులకు ఒక్కరేసి నిపుణులను కేటాయించినట్లు తెలిపింది. 2022-23 ఇన్ సర్వీసు డాక్టర్లుగా వివిధ పిజి కోర్సుల్లో చేరిన మొత్తం 257 మంది పిహెచ్‌సి డాక్టర్లు తాజాగా పిజి కోర్సుల్ని పూర్తి చేయగా, వారిలో 227 మందిని సెకండరీ ఆస్పత్రుల్లో నియమించినట్లు తెలిపింది. ఖాళీలు లేకపోవడంతో మరో 30 మందిని డిఎంఇ ఆస్పత్రుల్లో ట్యూటర్లుగా నియమించినట్లు ఆ శాఖ వెల్లడించింది.

# క్లిక్ నుంచి క్రిప్టో దాకా




### సైబర్ నేరగాళ్ల నయా దందా.. వృద్ధులు, సంపన్నులే టార్గెట్డిజిటల్ అరెస్టులంటూ బెదిరింపులు

### పెట్టుబడి పేరుతో మోసాలు

### ఏపీకే ఫైళ్లు పంపి ఆండ్రాయిడ్ ఫోన్ స్వాధీనంలోకి.. డబ్బు లూటీ

### ఎక్కడెక్కడి నుంచో బెదిరింపు కాల్స్

### కాంబోడియా నుంచీ వీడియో కాల్స్

(అమరావతి-నవంబరు10 (సందేశం టైమ్స్) : ఇంటికి కన్నాలు వెయ్యరు.. తలుపులు బద్దలు కొట్టరు.. కనీసం జేబులో చెయ్యి పెట్టరు.. కంటికి కూడా కనిపించరు.. కానీ జీవితకాలం దాచుకున్న సొమ్మును కొట్టేస్తున్నారు. జీవిత చరమాంకంలో ఆసరా కోసం దాచుకున్న సొమ్మును పెద్దల నుంచి.. జీవితంలో స్థిరపడేందుకు సేకరించుకున్న సొమ్మును యువత నుంచి పెట్టుబడి రూపంలో కాజేస్తున్నారు. మధ్య తరగతిపై ఆశల వల విసిరి బురిడీ కొట్టిస్తున్నారు. అలా దోచుకున్న సొమ్మును వందలాది మ్యూల్ ఖాతాల్లోకి మళ్లించి అక్కడి నుంచి క్రిప్టో కరెన్సీ కొనుగోలు చేస్తున్నారు. అంతిమంగా వందలాది చిన్న చిన్న ఖాతాల్లోకి చేర్చి విత్ డ్రా చేసుకుంటున్నారు. సైబర్ నేరగాళ్ల కొత్త పంథా ఇది! ఒకప్పుడు సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోని సొమ్మును పోలీసులు ఎంతో కొంత రికవరీ చేసేవారు. 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు మొదటి గంటలో ఫోన్ చేస్తే కేంద్ర హోంశాఖ మ్యూల్ ఖాతాలను స్తంభింపజేసేది. ఇప్పుడు బాధితులు ఫోన్ చేసేలోపే చైనీస్ గేట్ వే ద్వారా క్రిప్టో కొనుగోలు చేసి, కనీస రికవరీ కాకుండా సైబర్ నేరగాళ్లు జాగ్రత్త పడుతున్నారు. దర్యాప్తులో నాలుగైదు దశలు దాటి అంతిమదశకు చేరుకున్నా రికవరీ లేకపోవడంతో తమ శ్రమ అంతా వృథా అయిపోతోందని పోలీసులు అంటున్నారు. మన దేశంలోని స్కామర్లను అరెస్టు చేసి జైలుకు పంపి ఎంతో కొంత సంతృప్తి చెందుతున్నారు. మన రాష్ట్రంలో ప్రతి రోజూ రెండున్నర కోట్ల రూపాయలకుపైగా సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని సైబర్ విభాగం ఐజీ ఆకే రవికృష్ణ చెబుతున్నారు. ఐఐటీ పట్టభద్రుడైన ఏలూరు ఎస్పీ ప్రతాప్ కిశోర్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న తన ఐఐటీ స్నేహితులతో కలిసి తాజా సైబర్ నేరాలపై లోతుగా విశ్లేషణ చేశారు. ప్రజల డబ్బులు కొల్లగొట్టడమేగాక దేశ భద్రతకు ఎలాంటి సవాలు విసురుతున్నారో వివరిస్తూ కేంద్ర హోంశాఖ, ఆర్‌బీఐకి నివేదిక పంపారు. నేరాల కట్టడి, సొమ్ము రికవరీకి పలు సిఫారసులు చేశారు.

సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత ఖాతాల కంటే ఎక్కువగా కరెంట్, కార్పొరేట్ ఖాతాలు సేకరించి కోట్లాది రూపాయలు దోచేస్తున్నారు. ఒక కార్పొరేట్ ఖాతాలోకి ఎంత డబ్బు వచ్చినా బ్యాంకర్లు అనుమానించరు. అంతేగాక కార్పొరేట్ ఖాతాలైతే అక్కడి నుంచి ఎంతమంది బ్యాంకు అకౌంట్లకైనా చిటికెలో బదిలీ చేయవచ్చు. అలాంటి వాటిని సేకరించి మోసాలకు పాల్పడుతున్నారు. ఆ ఖాతాల్లోకి జమ చేయించుకున్న సొమ్మును క్షణాల్లో క్రిప్టో కరెన్సీకి మళ్లించేస్తున్నారు. మళ్లీ ఇతర అకౌంట్లకు మళ్లించి డ్రా చేసుకుంటున్నారు.

# నీటిగుంటలో పడి బాలుడు మృతి



బిజినేపల్లి,నవంబరు10 (సందేశం టైమ్స్) :ప్రమాదవశాత్తు బాలుడు నీటి గుంటలో పడి మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకా రం.. పాలెం గ్రామంలోని సుబ్బయ్య కాలనీకి చెందిన మంజుల భర్త రెండేళ్ల కింద ట మృతిచెందాడు. మంజుల నిత్యం కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నది. %తన కుమారుడు శశిధర్(3)ను శనివారం ఇంటి వద్ద వదిలిపెట్టి పనులకు వెళ్లింది. సాయంత్రం 7గంటల ప్రాంతంలో వచ్చి చూ డగా ఎక్కడా కనిపించలేదు. ఇంటి సమీపంలో నిర్మిస్తున్న కొత్త ఇంటి పిల్లర్ గుంతలో నిలిచిన నీటిలో బాలుడు పడినట్లు గుర్తించారు. బాలుడిని బయటికి తీసి చూడగా, అప్పటికే మృతిచెందాడు. మృతుడి తల్లి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# హైవేపై ఇథనాల్ ఆయిల్ ట్యాంకర్ బోల్తా



ముప్కాల్,నవంబరు10(సందేశం టైమ్స్) : నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం బుస్సాపూర్ వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై ఇథనాల్ ఆయిల్ ట్యాంకర్ బోల్తాపడింది. %ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు ఇథనాల్‌తో వెళ్తున్న ట్యాంకర్ అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ట్యాంకర్ నుంచి ఇథనాల్ లీకై రోడ్డుపై పారింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలను దారి మళ్లించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# శబరిమలకు మహా పాదయాత్ర ..
# తమిళనాడు చేరుకున్న గురుస్వాములు



భీమదేవరపల్లి, నవంబరు10 (సందేశం టైమ్స్) : ప్రతి ఏట శబరిమలైకి గురుస్వామి అప్పని నటరాజ్ కాలి నడకన వెళ్తారు. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామానికి చెందిన అప్పని నటరాజ్ గత నెల 16న ఇక్కడి శివాలయం నుంచి ఇరుముడులతో మహా పాదయాత్ర ప్రారంభించారు. ఇప్పటివరకు 850 కిలోమీటర్లు దూరం నడిచినట్లు గురుస్వామి అప్పని నటరాజ్ తెలిపారు. %తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మీదుగా మహా పాదయాత్ర సాగి, సోమవారం తమిళనాడు రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు వెల్లడించారు. మరో 600కిలోమీటర్లు నడవాల్సి ఉందని, ఈ నెల 26న శబరిమల చేరుకుంటామని తెలిపారు. గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో 80 మంది వరకు ఈ పాదయాత్రలో పాల్గొన్నారని చెప్పారు. భక్తి, ఆరాధన, అకుంఠిత దీక్ష, ఆత్మస్థైర్యంతో ఈ యాత్ర ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ఆయనతో పాటు అయ్యప్ప స్వాములు హరీష్, బిట్టు, శివయ్య, సంపత్, రాము, మంథని, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పది రోజులు గజగజే!

హైదరాబాద్, నవంబరు10 (సందేశం టైమ్స్) : తెలంగాణలో చలిపులి ఇప్పటికే మొదలైంది. రాత్రి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పడిపోతున్నాయి. మూడు నాలుగు రోజుల వ్యవధిలోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18–20 డిగ్రీల నుంచి 9–13 డిగ్రీల మధ్యకు చేరుకున్నాయి. అయితే, రాబోయే పది రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగబోతుంది. అవును.. నవంబరు 11–19 తేదీల వరకు అనగా రాబోయే పది రోజుల్లో రాష్ట్రంలో చలి తీవ్రత అధికంగా ఉండనుందని తెలంగాణ ప్రణాళిక అభివృద్ధి సంఘం ఆదివారం హెచ్చరించింది. ముఖ్యంగా 13–17 తేదీల మధ్య మరింత అధికంగా ఉంటుందని, కొన్ని జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ అంటే పది డిగ్రీల లోపునకు పడిపోనున్నాయని పేర్కొంది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్,



మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలోపు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హెచ్చరించింది. సోమవారం నుంచి బుధవారం వరకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9–15 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. ముఖ్యంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 9–10 డిగ్రీల మధ్య నమోదవుతాయని వెల్లడించింది. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# లిక్కర్ షాపు లాటరీ తగిలితే లైఫ్ సెట్టే!



హైదరాబాద్, నవంబరు10(సందేశం టైమ్స్) : ఆమె ఓ సాధారణ గృహిణి. మద్యం దుకాణ లైసెన్సు కోసం రూ.3లక్షలు పెట్టి ఎక్సైజ్ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నిర్వహించిన లాటరీలో ఆమెకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లైసెన్సు దక్కడంతో లక్ష్మీదేవి ఆమెను కటాక్షించింది. ఆ గృహి ణి, ఆమె భర్తతో బేరమాడిన ఓ బడా మద్యం వ్యా పారి రూ.1.5 కోట్లకు వారి నుంచి ఆ లైసెన్సు తీసుకున్నాడు. పేరేమో ఆ గృహిణిది. వ్యాపారం ఆ బ డా వ్యాపారిదన్నమాట. రూ.3లక్షల పెట్టుబడితో ఆ గృహిణి ఒక్కసారిగా కోటీశ్వరురాలైంది. మంచిర్యాల జిల్లాలో ఏడుగురు మిత్రులు 15 దుకాణాలకు దరఖాస్తు చేస్తే.. ఆ సిండికేట్‌కు లాటరీలో 5 దుకాణా లొచ్చాయి. అందులో రెండింటిని రూ.85లక్షల చొప్పు న, మరో మూడింటిని రూ.3కోట్ల చొప్పున ఇతరులకిచ్చేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన ఓ కుటుం బం 5 దరఖాస్తులు చేసుకోగా లాటరీలో 2 దుకాణాలు దక్కాయి. ఆ రెండింటిని వారు రూ.2 కోట్లకు అమ్మేశారు. రూ.15 లక్షల పెట్టుబడికి వాళ్లకు రూ.1.85 కోట్ల లాభం వచ్చినట్లైంది. ఇలా లైసెన్సును మరొకరికి ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమైనా.. లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల లైసెన్సుల జారీ మాటున నయా దందా జరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుత మద్యం దుకాణాల రెండేళ్ల గడువు నవంబరు 30తో ముగియనుండగా.. డిసెంబరు 1 నుంచి కొత్త దుకాణాలు ప్రారంభం కానున్నాయి. కొత్త దుకాణాల లైసెన్సులకు దరఖాస్తులు ఆహ్వానించిన ఎక్సైజ్ శాఖ.. ఇటీవల లాటరీ పద్ధతిలో కేటాయింపులు కూడా చేసింది. ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఇష్టమొచ్చినట్టు దరఖాస్తులు తీసుకుంటోంది. దరఖాస్తుదారుకు వ్యాపార అనుభవం ఉందా? లేదా? సరుకు కొనే శక్తి ఉందా? లేదా? అనే కనీస అర్హతల నూ పరిశీలించకుండా దరఖాస్తులు స్వీకరించి లాట రీ నిర్వహిస్తుంది. దరఖాస్తులు చేసుకునే వారిలో అప్పటికే మద్యం వ్యాపారం చేస్తున్న వారి కంటే.. లాటరీలో లైసెన్స్ దక్కితే దాన్ని మరొకరికిచ్చి సొమ్ము చేసుకుందామనుకునే వారు ఎక్కువయ్యా రు. రూ.3లక్షల నాన్-రిఫండబుల్ రుసుం చెల్లిస్తే చాలు.. "లాటరీ తగిలితే లైఫ్ సెట్" అని కొందరు దరఖాస్తు చేసేస్తున్నారు. అటువంటి వారి లో గృహిణులు, నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు అధికం. అదృష్టం కొద్దీ లైసెన్సు లభిస్తే రూ.80లక్షల నుంచి రూ.1.50 కోట్లకు మరొకరికి ఇచ్చేస్తున్నారు. రూ.కోట్లు చెల్లించి లైసెన్స్ తీసుకుంటున్నా రెండేళ్లలో అంతకు ఐదింతలు కచ్చితంగా సంపాదించుకోవచ్చని అసలైన వ్యాపారులూ కాసులు కుమ్మరిస్తున్నారు.

# నిర్మల్ వైద్యుడికి ఐరన్ మ్యాన్ టైటిల్




నిర్మల్, నవంబరు10 (సందేశం టైమ్స్) : నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన న్యూరో వైద్యులు డాక్టర్ బీఎల్ నరసింహారెడ్డి అరుదైన ఘనత సాధించారు. అంతర్జాతీయ ఐరన్ మ్యాన్ టైటిల్ పో టీల్లో విజేతగా నిలిచారు. గోవాలో నిర్వహించిన అం తర్జాతీయ పోటీల్లో 64 దేశాలకు చెందిన అభ్యర్థులు పోటీల్లో పాల్గొన్నారు. కేవలం ఎనిమిది గంటల వ్యవధిలో 70.3 మైళ్ల లక్ష్య సాధనతో నిర్వహించిన ఈ పోటీల్లో నరసింహారెడ్డి విజేతగా నిలిచి తెలంగాణ కీర్తిని నిలబెట్టారు. తెలంగాణ నుంచి తొమ్మిది మంది మాత్రమే ఈ పోటీల్లో పాల్గొన్నారు. %నరసింహారెడ్డి నిర్మల్ సైకిల్ క్లబ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే పలు దేశాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. గతంలో 200 కిలోమీటర్ల సైకిల్ మారథాన్‌లో తన రికార్డు భద్రం చేసుకున్నారు. తాజాగా ఆదివారం గోవాలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఐరన్ మ్యాన్ పోటీల్లో పాల్గొన్నారు. అరేబియా సముద్రంలో 1.9 కి లోమీటర్ల ఈత పోటీల్లో పాల్గొని టైటిల్ సొంతం చేసుకున్నాడు. 1.10 గంటల్లో రెండు కిలోమీటర్ల ఈతతో పాటు, 3.45 గంటల్లో 90 కిలోమీటర్ల సైక్లింగ్, 2.45 గంటల్లో 21 కిలోమీటర్ల రన్నింగ్ పోటీల్లోనూ విజయం సాధించారు. నరసింహారెడ్డిని నిర్మల్ వైద్యులతోపాటు స్థానిక ప్రముఖులు, జిల్లా వాసులు అభినందించారు.

ఆరు నెలలుగా ప్రాక్టీస్ చేస్తున్నా..: డాక్టర్ నరసింహారెడ్డి

దాదాపు ఆరు నెలలుగా నిర్మల్‌తోపాటు చెరువుల్లో ఈత ప్రాక్టీసు చేశానని, సైక్లింగ్, రన్నింగ్ విషయంలోనూ నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి ముందే పూర్తి చేసినట్లు నరసింహారెడ్డి తెలిపారు. సైక్లింగ్, రన్నింగ్ పెద్దగా కష్టం కాలేదని, అరేబియా సముద్రంలో బలమైన అలలతోపాటు రూట్ మ్యాప్ విషయంలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం సుసాధ్యం చేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. ఐరన్ మ్యాన్ టైటిల్ పొందడం సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు.

# దయచేసి ఫ్రీ బస్ పథకం తీసేయండి..
# సీఎం రేవంత్ రెడ్డికి మన్ననూర్ మహిళల విజ్ఞప్తి

నవంబరు10 (సందేశం టైమ్స్) :కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గొప్పగా ఇచ్చామని చెప్పుకుంటున్న ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దయచేసి ఫ్రీ బస్ పథకాన్ని తీసేయండని మహిళలే రోడ్డెక్కి నిరసనకు దిగారు. %మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో కొద్దిరోజులుగా బస్సులు రద్దీగా మారాయి. దీంతో చాలా బస్టాప్‌ల్లో మహిళలు కనిపిస్తే బస్ డ్రైవర్లు ఆపకుండానే వెళ్తున్నారని ఇప్పటికే పలువురు ఆరోపిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో శ్రీశైలం వెళ్లే బస్సులను తమ వద్ద ఆపడం లేదని నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్‌లో మహిళలు ఆందోళనకు దిగారు. బస్సులను ఆపకపోవడంతో రహదారిపై బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. ఒక బస్సు ఎక్కి డ్రైవర్, కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు ప్రయాణం పథకంతో తమకు మర్యాద లేకుండా పోతుందని ఆవేదన చెందారు. ఎక్కడికైనా వెళ్లాలంటే బస్సులు కూడా ఆపడం లేదని మండిపడ్డారు. దయచేసి ఈ ఫ్రీ బస్



స్కీమ్‌ను ఎత్తివేయండని సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు.

# ములుగు అడవుల్లో అరుదైన సీతాకోకచిలుకలు



ములుగు రూరల్, నవంబరు10(సందేశం టైమ్స్): ములుగు జిల్లా అభయారణ్యంలో 80 రకాల అరుదైన సీతాకోక చిలుకల జాతులను ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ గుర్తించింది. అటవీ శాఖ ఆధ్వర్యంలో లక్నవరం, తాడ్వాయి, పస్రా అడవుల్లో మూడు రోజులపాటు ఈ పరిశోధన చేసినట్లు సొసైటీ అధ్యక్షుడు ఇందారం నాగ్వేర్‌రావు తెలిపారు. ఈ సర్వేలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 60 మందికి పైగా పరిశోధకులు, ఫొటోగ్రాఫర్లు, పర్యావరణవేత్తలు పాల్గొన్నారని ఆయన చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే 150కి పైగా సీతాకోకచిలుకల జాతులు ఉండగా, కొత్తగా 80 జాతులను గుర్తించినట్టు పేర్కొన్నారు. సీతాకోకచిలుకలు పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయని అటవీ శాఖ జిల్లా అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తెలిపారు. అరుదైన జాతులను గుర్తించి వాటి మనుగడను కాపాడడానికి పర్యావరణవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు

(Sandesham Times) TG TEL/25/A0348"Title: Sandesham Times"Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206"Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,"3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206" Phone: 9052045435."Printed at: Sunday Printing Press,"3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006